క్లుప్తంగా

జగన్మోహినిగా శ్యామలాంబ


కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

చిట్వేలి : మండల కేంద్రంలోని శ్రీ శ్యామలాంబ సమేత శ్రీ సోమేశ్వరస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమిని ఘనంగా నిర్వహించారు. ఉదయం పూజాది కార్యక్రమాలు అనంతరం అమ్మవారిని పండ్లతో అలంకరించారు. రాత్రి జ్వాలా తోరణం, మంగళహారతి, మంత్ర పుష్పం తీర్థప్రసాద వినియోగం చేశారు. మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు. శ్రీ శ్యామలాంబ అమ్మవారిని జగన్మోహినీ అలంకారం చేశారు. వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

అయ్యప్ప గ్రామోత్సవం


గ్రామోత్సవంలో కార్తీక దీపాలతో మహిళలు

సిద్దవటం : మండలంలోని మాచుపల్లి గ్రామంలో శనివారం రాత్రి అయ్యప్ప స్వామి గ్రామోత్సవం వైభవంగా జరిగింది. కన్య స్వాములు కలశాలతో, మహిళలు కార్తీక దీపాలతో అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తిని మాచుపల్లి గ్రామంలోని రేణుకా యల్లమాంబ ఆలయం నుంచి గ్రామ పురవీదుల్లో ఊరేగించారు. గ్రామోత్సవంలో దారి పొడవునా భక్తులు నీరు దారపోస్తూ కాయాకర్పూరాలను సమర్పించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అయ్యప్ప స్వామి భక్తులకు దాతలు ముందుకు వచ్చి శీతల పానీయాలు అందజేశారు. అన్న ప్రసాదాలను మల్లు రమణారెడ్డి, కందుల హరినాథ్‌రెడ్డి, ఏర్పాటు చేశారు.

ముద్దల పండుగ


పూజల్లో పాల్గొన్న భక్తులు

సిద్దవటం : మండల కేంద్రంలోని గాంధీ వీధిలో ఆదివారం గంగమ్మ ముద్దల పండుగను గ్రామ పెద్దలు ఘనంగా నిర్వహించారు. గంగమ్మకు గాంధీవీధి వాసులు ప్రతి ఏడాది కార్తీక మాసంలో ముద్దల పండుగను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా ఈ ఏడాది కూడా గంగమ్మ అమ్మవారి గుడిని పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి బోనాలు, కాయాకర్పూరాలను సమర్పించి పూజలు చేశారు. మరి కొందరు భక్తులు అమ్మవారికి కోడిపుంజులు, మేకపోతులను బలిచ్చి మొక్కుబడులను చెల్లించారు. అనంతరం స్థానికులు మహంకాళమ్మ గుడివద్దకు వెళ్లి బోనాలు చెల్లించారు.

బండలాగుడు పోటీలు


పోటీల్లో బండను లాగుతున్న ఎద్దులు

ఒంటిమిట్ట : మండల పరిధిలోని పెద్దకొత్తపల్లెలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ప్రారంభోత్సవాలలో భాగంగా ఆలయ కమిటీ వారు ఆదివారం రసవత్తరంగా బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మొదటి బహుమతి మైదుకూరుకు చెందని కుర్ర వెంకటేష్ యాదవ్, రెండవ బహుమతి బాలయ్యగారిపల్లెకు చెందిన ఎస్.విష్ణువర్ధన్ రెడ్డి, మూడవ బహుమతి వసంతపేటకు చెందిన ద్వార్షల చంద్రశేఖర్ రెడ్డి, నాలుగవ బహుమతి గోసులవారిపల్లెకు చెందిన పాపిరెడ్డి ప్రతాప్ రెడ్డి, ఐదవ బహుమతి పొత్తురెడ్డిపల్లెకు చెందిన మొలె ప్రసాద్ రెడ్డిలకు సంబంధించిన ఎద్లు గెలుచుకున్నాయి.

కార్తీక సోమవారానికి ముస్తాబైన శివాలయాలు


బ్రహ్మసూత్రం కల్గిన శివలింగం

పెనగలూరు : కార్తీక సోమవారానికి మండలంలోని శివాలయాలు ముస్తాబయ్యాయి. కోమంతరాజుపురం, తూర్పుపల్లి, పెనగలూరు, ఈటమాపురం, సింగనమల, కట్టావారిపల్లి, తిరుమలరాజుపేట, కొండూరు తదితర ప్రాంతాలలోని శివాలయాల వద్ద ఏర్పాట్లు చేశారు. కార్తీక సోమవారానికి వేకువజాము నుంచే భక్తులు శివాలయాలకు తరలివెళ్లారు. పెనగలూరులోని పురాతనం కాలం నాటి శివాలయంలో బ్రహ్మసూత్రం కల్గిన శివలింగం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు తీర్చుకోనున్నారు.

రాజ్యాంగం దేశానికి దిక్సూచి

- ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం
- రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా చేయాలంటూ విజ్ఞప్తి
- బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పించిన నాయకులు


రాజంపేట: శరత్‌కుమార్‌రాజును సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ దళిత నేతలు


నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె పంచాయతీలో..

రాయచోటి అర్బన్ : భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్పదని మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా అన్నారు. ఆదివారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన కౌన్సిలర్లతో కలసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రజలకు ప్రాథమిక హక్కులతోపాటు విధులు, బాధ్యతలను కూడా తెలియజేసిందన్నారు. పౌరులందరూ సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వాన్ని సాధించడమే రాజ్యాంగం లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్, కౌన్సిలర్లు ఈశ్వర్‌ప్రసాద్, అల్తాఫ్, చాన్‌బాషా, వైఎస్‌ఆర్‌సీపీ నేతలు సుగవాసి శ్యామ్‌కుమార్, జావేద్, అన్వర్, అమీర్, నేలపాటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ దేశాలకు మన రాజ్యాంగం ఆదర్శం

ప్రపంచదేశాలన్నింటికి భారత రాజ్యాంగం ఆదర్శంగా నిలుస్తోందని ప్రజాసంఘాల ఐక్యవేదిక నేతలు అన్నారు. ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న అంబేడ్కర్ చిత్రపటానికి వారు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రామాంజనేయులు, పల్లం తాతయ్య, కృష్ణయ్య, లక్ష్మయ్య, సురేష్ రెడ్డెయ్య, శ్రీనివాసులు, రమేష్, రామక్రిష్ణ, పామయ్య తదితరులు హాజరయ్యారు.

రాజ్యాంగాన్ని వక్రీకరిస్తే సహించం – సీపీఐ

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని వక్రీకరించేందుకు చేస్తున్న ప్రయత్నాలను సహించబోమని సీపీఐ రాష్ట్రసమితి సభ్యులు విశ్వనాథనాయక్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన పలు సంఘాల నేతలతో కలసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ పాఠ్యాంశంగా రాజ్యాంగాన్ని ప్రవేశపెట్టాలంటూ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శంకర్‌నాయక్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగంతో ప్రజలకు అత్యున్నత స్థాయి

రాజంపేట : భారత రాజ్యాంగం ప్రజలకు అతున్నత స్థాయిని కల్పించిందని వైఎస్సార్‌సీపీ సీనియర్ న్యాయవాది, వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కొండూరు శరత్‌కుమార్‌రాజు అన్నారు. ఆదివారం నేషనల్ లా డే సందర్భంగా శరత్‌కుమార్‌రాజును పలువురు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగమన్నారు. డా.బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం ఈ దేశానికి దిక్సూచి అన్నారు. భారతదేశంలోని సర్వజన హక్కులను కాపాడే విధంగా భారత రాజ్యాంగాన్ని గౌరవించి కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పేదవానికి న్యాయం అందించడమే నా ధ్యేయమని, న్యాయవాదిగా తన అడుగులు ఆ దిశగా పడతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మధు, సర్పంచ్ పెంచలయ్య, ప్రిన్సిపాల్ రాము, వ్యాపారవేత్త వెంకటసుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు జె.భాస్కర్‌రాజు, ఏ.సుబ్బయ్య, వి.శివయ్యతోపాటు పలువురు రూరల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే బాధ్యత అందరిది

రాయచోటి అర్బన్ : హక్కులను కాపాడే రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని రాయచోటి 5వ అదనపు జిల్లా జడ్జి కృష్ణన్‌కుట్టి అన్నారు. నవంబరు 26 భారత రాజ్యాంగ ముసాయిదాను ఆమోదించిన రోజును పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కార్మికులకు ఏర్పాటు చేసిన న్యాయవిజ్ఞాన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ కమిటీ సభ్యులందరూ 1949 నవంబరు 26న రాజ్యాంగ ముసాయిదాపై కమిటీ సభ్యులంతా సంతకాలు చేశారన్నారు. ఆరోజును పురస్కరించుకుని ప్రతియేటా నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవంగా పాటిస్తున్నామన్నారు. వరకట్న వ్యతిరేక దినం కూడా ఈ రోజే కావడం అందరూ గమనించాలన్నారు. అనంతరం ఐఏఎల్ ఉమ్మడి జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ ఈశ్వర్ మాట్లాడుతూ రాజ్యాంగం మౌలిక లక్ష్యం సామాజిక, రాజకీయ, ఆర్థిక న్యాయాన్ని అందించడమే, చట్టం ముందు అందరూ సమానమే అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ తాహిర్‌బాషా, రాయచోటి బార్ అసోసియేషన్ కార్యదర్శి యు.రామాంజనేయులు, మున్సిపల్ ఏఈ వెంకటక్రిష్ణారెడ్డి, న్యాయసేవా అధికార సంస్థ ప్రతినిధి శ్రీవాణితోపాటు కార్మికులు పాల్గొన్నారు.

రాజంపేట టౌన్ : రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి భారతీయుడు తనవంతు కృషి చేయాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారులు వెంకటనరసయ్య, డాక్టర్ ఎల్.రాజమోహన్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశాన్ని ఒకతాటిపై నడిపిన ఘనత రాజ్యాంగానికే దక్కిందన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణకు తమవంతు కృషి చేస్తామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నాగరాజ, రవీంద్రబాబు, మాలతి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రపంచానికే ఆదర్శం

రైల్వేకోడూరు : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రపంచానికే ఆదర్శమని జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, ఉప సర్పంచ్ తోట శివసాయిలు అన్నారు. భారత 70వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు ఆదేశాల మేరకు పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాలర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రత్నమ్మ, ఎస్సీఎస్టీ మానిటరింగ్ సభ్యులు తుమ్మల సురేష్, శివయ్య, సీహెచ్ రమేష్, గునిశెట్టి రమేష్, కరీముల్లా, ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

నందలూరు (రాజంపేట) : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సూర్యనారాయణ, రైల్వే మెడికల్ అధికారి భాస్కర్ రావులు అన్నారు. ఆదివారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నందలూరు బస్టాండ్ కూడలిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ మోడపోతుల రాము, పెనుబాల నాగసుబ్బయ్య, ఆర్ముగం విశ్వనాథ్, కాకిచంద్ర, చల్లా వెంకటేశ్వర్లు, నాయనపల్లి ఆదినారాయణ, గోదా నాగభూషణం, బొమ్మి మధు, మాజీ ఎంపీటీసీ ఏలుమలై, ఆకేపాటి రమేష్ రెడ్డి, అక్కి వెంకటరమణ, సుబ్రమణ్యం, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.


రాయచోటి అర్బన్: మాట్లాడుతున్న జడ్జి కృష్ణన్‌కుట్టి


రైల్వేకోడూరు: నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు


నివాళి అర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్, అధికారులు

వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర

రామాపురం : మండలంలోని గువ్వలచెరువు, కసిరెడ్డిగారిపల్లె, సూర్యనారాయణపురం గ్రామాల్లోని సచివాలయంలో ఎంపీడీఓ హైదర్‌వలి అధ్యక్షతన ఆదివారం వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ కొండయ్య, ప్రభాకర్ ఇండియన్ ఏజెన్సీ యజమాని సి.వి.సుబ్బారెడ్డిలు పాల్గొని లబ్ధిదారులకు ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన హెల్త్‌కార్డులను, ఉజ్వల గ్యాస్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రత్నమ్మ, ధనలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, డీఎల్‌పీఓ హరినారాయణ, వైద్యాధికారి వినోద్‌కుమార్, యుపీఆర్‌డీ ఉషారాణి, నాయకులు రేఖం నారాయణ, శివయ్య, ఆంజనేయులు, తిమ్మారెడ్డి, సుబ్బయ్య, రఘురాం, అన్ని శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు అర్బన్ : వీక్షిత్ భారత్ వల్ల పేదలకు, రైతులకు ఎంతో ఉపయోగమని ఎంపీడీఓ జాషువ ఆదివారం తెలిపారు. మండలంలోని రాఘవరాజుపురంలో వీక్షిత్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే రైతులకు ఎరువులు, మహిళలకు గ్యాస్, పేదలకు వైద్యం అందించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రమణ, మాజీ ఎంపీటీసీ మోహన్ రెడ్డి, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

రైల్వేకోడూరు అర్బన్ : పట్టణంలోని పగడాలపల్లెలో నూతనంగా నిర్మిస్తున్న కోదండ రామాలయానికి ఆదివారం ఉప సర్పంచ్ తోట శివసాయి రూ.లక్ష విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఆలయాలు నిర్మించడం వలన ప్రజల్లో భక్తిభావాలు పెంపొందుతాయన్నారు. అలాగే పంచాయతీలో ఎవరికి ఏ ఆపద వచ్చినా తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. అనంతరం పగడాల పల్లె వాసులు ఉప సర్పంచ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రభుత్వ కళాశాలలో ఎన్‌సీసీ డే

రాయచోటి : ఎన్‌సీసీ డే సందర్భంగా రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. ఆదివారం డిగ్రీ కళాశాల ఆవరణలో ఎన్‌సీసీ కేర్ టేకర్ ఆఫీసర్ బి.కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ డే వేడుకలను నిర్వహించారు. కళాశాల ఎన్‌సీసీ అధికారి మాట్లాడుతూ విద్యార్థులలో దేశభక్తి, వ్యక్తిత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు ఎన్‌సీసీ ద్వారా పెంపొందుతాయని చెప్పారు. ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సహకారంతో డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. శిబిరంలో క్యాడెట్స్ ఉత్సాహంగా రక్తదానం చేయడం అభినందనీయమన్నారు.

ఆరోగ్యానికి యోగా మంచి చిట్కా

యోగా శిక్షణా కేంద్ర ప్రారంభంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి


యోగా శిక్షణా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, ఔత్సాహికులు

రాయచోటి: ఆరోగ్యానికి యోగా మంచి చిట్కా లాంటిదని, అలాంటి యోగాను దైనందిక జీవితంలో భాగం చేసుకోవాలని వైఎస్‌ఆర్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే జి.శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం రాయచోటి పట్టణంలోని మున్సిపల్ డైట్ పార్క్‌లో వాసవీ యోగాసన కేంద్రం, రోటరీ క్లబ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిక్షణా కేంద్రం ప్రారంభంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లులతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రముఖ యోగా గురువు తీడా రాము శిక్షణ తరగతులలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సనాతన భారతదేశంలో పురుడు పోసుకున్న యోగా విద్య నేడు ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో ఆదరణ పొందుతోందన్నారు. యువత చిన్నతనం నుంచే యోగా శిక్షణలో తర్ఫీదు పొందాలని కోరారు. శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. డైట్ మున్సిపల్ పార్క్‌లో యోగా కేంద్రానికి వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. పది రోజులపాటు జరగనున్న ఈ యోగా శిక్షణా కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. డైట్ పార్క్ అభివృద్ధికి మున్సిపల్ చైర్మన్, పాలకవర్గం సభ్యులు, మార్కెట్ కమిటీ చైర్మన్‌ల కృషి ఉందన్నారు. అనంతరం వాసవీ యోగాసన కేంద్రం, రోటరీ క్లబ్ సభ్యులు సంయుక్తంగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిని ఘనంగా దుశ్శాలువాతో సత్కరించారు. పట్టణ ప్రజల మానసిక ఆరోగ్యం దృష్ట్యా డైట్ హాస్టల్ ప్రాంగణంలో అన్ని సౌకర్యాలతో కూడిన పార్క్ ఏర్పాటు చేయడం గొప్ప విషయమని ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు పబ్బిశెట్టి సురేష్‌కుమార్ పేర్కొన్నారు. అంతకుముందు ఆదివారం తెల్లవారుజామున పట్టణంలోని మున్సిపల్ డైట్ పార్క్‌లో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి వాకింగ్ చేశారు. ఈ సందర్భంగా వాకర్స్‌తో మమేకమై పార్క్‌లోని సౌకర్యాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డా.బయారెడ్డి, లయన్ తులసీశ్వర్‌రెడ్డి, షకీల్, బ్రహ్మానందరెడ్డి, కృష్ణదేవరాయలు, అష్రఫ్, కె.సుదర్శన్, కొలిమి చాన్‌బాషా, ఆర్ట్స్ శంకర్, దిన్నెపాడు రవిరాజు, సతీష్, సుధాకర్‌రెడ్డి, లయన్ అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకునేలా గిరిధర్ పెయింటింగ్స్

డిప్యూటీ సీఎం అంజద్‌బాషా


పెయింటింగ్‌ను తిలకిస్తున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, పోలా శ్రీనివాస్ రెడ్డి

రాజంపేట టౌన్ : ప్రముఖ చిత్రకారుడు నాయని గిరిధర్ వేసిన చిత్రాలన్ని మనిషిని ఆకట్టుకోవడమే కాకుండా ఆలోచనలు రేకెత్తించేలా ఉన్నాయని డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా తెలిపారు. రాజంపేట పట్టణానికి చెందిన చిత్రకారుడు గిరిధర్ తాను వేసిన చిత్రాల (పెయింటింగ్స్)తో ఆదివారం పట్టణంలోని జీఎంసీ క్లబ్‌లో ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈప్రదర్శనను డిప్యూటీ సీఎం మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం అంజాద్‌బాషా విలేకరులతో మాట్లాడారు. గిరిధర్ వేసిన చిత్రాలు మానవ సంబంధాలను తెలియచేసేలా ఉన్నాయన్నారు. ఇంతటి ప్రతిభ ఉన్న కళాకారులకు ప్రోత్సాహం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యోగివేమన యూనివర్శిటీలో గిరిధర్ వేసిన చిత్రాలతో ప్రదర్శన ఏర్పాటు చేయిస్తానన్నారు. మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి చిత్రప్రదర్శనలను ఏర్పాటు చేసినప్పుడు తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను తీసుకొచ్చి చూపించాలని కోరారు. మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ మర్రి రవి, కౌన్సిలర్ న్యామతుల్లా, మండల కో–ఆప్షన్ మెంబర్ గౌస్, ప్రముఖ కార్టునిస్ట్ మంద మధు, వైఎస్సార్ సీపీ కువైట్ ప్రతినిధులు ముమ్మడి బాలిరెడ్డి, ఇలియాస్, మర్రి కళ్యాణ్, సర్దార్, వైఎస్సార్ సీపీ వివిధ విభాగాల కన్వీనర్లు పాల్గొన్నారు.

నిధుల మంజూరు చేయించండి

ముస్లిం మైనార్టీలకు కేటాయించిన శ్మశాన వాటికలో అభివృద్ధి పనులకై నిధులు మంజూరు చేయించాలని రాష్ట్ర వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.జాహీద్ అలీ అధ్వర్యంలో పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు డిప్యూటీ సీఎం అంజద్‌బాషాకు విన్నవించారు. రాజంపేటలో ఆదివారం పర్యటించిన అంజద్‌బాషాను ముస్లిం మైనార్టీలు కలిసి వినతిపత్రం అందజేశారు. మండల పరిధిలోని కారంపల్లె పంచాయతీలో ప్రభుత్వం శ్మశాన వాటికను మంజూరు చేసిందని కానీ అందులో ఎలాంటి సౌకర్యాలు లేవన్నారు. వీలైనంత త్వరగా సౌకర్యాల కల్పనకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

వైఎస్సార్ ఈయూకు గుర్తింపు శుభపరిణామం


రాష్ట్ర కార్యదర్శికి స్వీట్లు తినిపిస్తున్న ఈయూ నేతలు

రాజంపేట : రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో వైఎస్సార్ ఎంప్లాయీస్ అసోసియేషన్ గుర్తింపు రాడవం శుభ పరిణామమని రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర అధ్యక్షుడు చల్లా చంద్రయ్య గుర్తింపు పత్రాన్ని అందుకున్నారన్నారు. ఈ సందర్భంగా రాజంపేట డిపో గుర్తింపు సంబరాలను డిపో సెక్రటరీ నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. స్వీట్లు పంచిపెట్టి, బాణసంచాలను కాల్చి తమ ఆనందాన్ని కార్మికులు వ్యక్తం చేశారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఆర్టీసీకి మహర్దశ కలిగిందన్నారు. ప్రభుత్వంలోకి ఆర్టీసీని విలీనం చేయడం వల్ల ఉద్యోగులకు మేలు చేసిందని గుర్తుచేశారు. ప్రతి ఆర్టీసీ కార్మికుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని విధాలుగా అండగా ఉండాలని, ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో డిపో ప్రెసిడెంట్ గల్లా చంద్ర, డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ కే జీ నాయుడు, డిపో ట్రెజరర్ చంద్ర, నాయకులు ఏజీవీ రమణ, ఎం.కృష్ణారెడ్డి, దొరస్వామినాయక్, బుజ్జయ్య, ఎంఎస్ నారాయణ, పీవీఆర్‌రెడ్డి, ఆర్‌ఆర్‌రెడ్డి, కె.చంద్ర, టీవీ సుబ్బయ్య, రహత్ బీ, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు

ఓబులవారిపల్లె : కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలంలోని శివాలయలల్లో ఆదివారం మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని పున్నాటివారిపల్లెలోని శివాలయంలో మహిళలు దీపాలు వెలిగించారు. భక్తులకు తీర్థప్రసాదలు అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాసులరెడ్డి, శివారెడ్డి, ఎస్‌పీ వెంకటసుబ్బారెడ్డి, మహిళలు పాల్గొన్నారు.


పున్నటివారిపల్లె శివాలయంలో..

ఆలయాల్లో అమ్మవారికి పూజలు


చిన్నమండెం: అలంకరణలో మల్లూరమ్మ


సంబేపల్లె: గంగమ్మను దర్శించుకుంటున్న భక్తులు

చిన్నమండెం : మల్లూరు గ్రామంలో వెలసిన శ్రీ మల్లూరమ్మకు ఆదివారం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి మూలవిరాట్‌మూర్తిని పలు రకాల పుష్పాలతో అలంకరించారు. మొక్కులు తీరిన భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు.

నల్ల గంగమ్మకు పూజలు

సంబేపల్లె : మండల పరిధిలో వెలసిన నల్లగంగమ్మకు ఆదివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారిని పూలతో అలంకరించారు. వేకువజాము నుంచే భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

కార్తీక వెలుగులు

కార్తీక పౌర్ణమిని ఘనంగా నిర్వహించారు. మూడు నియోజకవర్గాల పరిధిలోని శివాలయాలు ఆదివారం భక్తులతో కిక్కిరిశాయి. పౌర్ణమి గడియలు ఆదివారం మధ్యాహ్నం నుంచే ప్రారంభమవ్వడంతో సాయంత్రం భక్తులు ఆలయాలకు అధిక సంఖ్యలో చేరుకుని పుణ్యస్నానాలు ఆచరించి కార్తీక దీపాలను వెలగించి, స్వామివారిని దర్శించుకున్నారు. పలు ఆలయాల్లో శివపార్వతుల కల్యాణాన్ని వైభవంగా జరిపారు. – సాక్షి, నెట్‌వర్క్


రాయచోటి టౌన్: అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో..


లక్కిరెడ్డిపల్లె: కోటి దీపోత్సవంలో మహిళలు


రాజంపేట టౌన్: దర్శనానికి బారులుతీరిన భక్తులు


రాయచోటి: పాలతల ఆలయంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, కుటుంబసభ్యులు


రైల్వేకోడూరు: ఆకాశహారతులు ఇస్తున్న భక్తులు


ఒంటిమిట్ట: కార్తీక దీపాలను వెలిగిస్తున్న మహిళలు


సంబేపల్లె మండలం మోటకట్ల శివాలయంలో..


సిద్దవటం: మహాలింగేశ్వరుడి పూజల్లో భక్తులు


పుల్లంపేట: కల్యాణం జరుపుతున్న పండితులు